REGD. NO. A. 40 విడిప్రతి 0-2-0 6-5-55 శుక్రవారం

జమీన్‌రైతు

సంపుటి 27 ※ మేనేజింగుఎడిటర్ : నెల్లూరు వెంకట్రామానాయుడు, సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ※ సంచిక 18

రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షతకు తగినవారెవరు?

సోషలిస్టు ఆశయసాధనకు కృషి జేసేవ్యక్తి ఎన్నికగావలెను!

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్ష పదవికి యీ వారంలో మరొక ఎన్నిక జరుగవలసివుంది. శ్రీ మల్లిపూడి కళా వెంకట్రావుగారు, వుంటారని తెలుస్తున్న వార్త.

ఇంతవరకు, ఏకగ్రీవంగా జరిగేపక్షంలో ఆచార్య రంగా, శ్రీ కొత్త రఘురామయ్య,

> **ఆంధ్రభావతరంగాలు**
> మా రాజకీయ పరిశీలకుడు.

అల్లూరి సత్యనారాయణరాజు గారల పేర్లు వినిపించాయి. అంటే గోపాలరెడ్డిగారివర్గంగా ఒక అభ్యర్థి, సంజీవరెడ్డిగారి మూలానుంచి ఒక అభ్యర్థి వుంటారని వూహించబడుతుండినది. కొంతకాలం యీ స్థానం హరిజనులకివ్వడం మంచిదని కొందరు నాయకులు అభిప్రాయ పడ్డారు. సంజీవయ్యగారు మంత్రివర్గంలో లేకపోవడంతో ఆ పరిహారం సద్దుమణిగింది. ఇటీవల, మంత్రిత్వంలేకుంటే, తిమ్మారెడ్డిగారు సంజీవరెడ్డిగారి అభ్యర్థిగా పోటీచేస్తారనే వదంతికూడా ఒకటి వ్యాపించింది. మంత్రివర్గంలో తన మనుష్యులకి తగిన ప్రాతినిధ్యం లేకుంటే, సంజీవరెడ్డిగారే అధ్యక్షపదవి పోటీ చేయవచ్చునేవార్త ఆ మధ్య బయలుదేరింది. కాని అలాంటిదేమీ వుండదని మనం భావించవచ్చు.

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షఎన్నిక, మొన్న ఎన్నికలలో గెలుపొందిన ఐక్యతను దృఢతరం చేసేదిగా, ఏకగ్రీవంగా జరగడం అవసరం.

ఈ ఎన్నికలో రెండవ ముఖ్యవిషయం; కాంగ్రెస్ సోషలిస్టు నిర్మాణదృష్ట్యా. దానికి అనుగుణంగా, ఆ లక్ష్యసాధనకు కృషి చేసే వ్యక్తిగా, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుని నిర్ణయించుటలో కలిసివుంటుంది.

ఇవి రెండూగాక, రాష్ట్రంలో ఎన్నికల్లో పాల్గొని, అభిమానాన్ని పొందగలిగిన వ్యక్తిగా, రేపు ఎన్నికలలోను అధ్యక్షుడుండవలెను.

ఈ అన్నిదృష్ట్యా చూస్తే, ఆచార్య రంగాగారిని ఏకగ్రీవంగా యీ పదవికి ఎన్నుకోడం సముచితంగా వుండగలదని మా అభిప్రాయం. కాని పోటీలేకుండా యీ పదవికి ఎన్నికజరిగే అవకాశం కనిపించడంలేదు. పోటీకి రంగాగారు సమ్మతించరు. ఆయన పోటీలో పాల్గొనకూడదనే మా అభిప్రాయంకూడా. కాని అందరూ పాతవిభేదాలు విస్మరించి, రంగాగారిని ఏకగ్రీవంగా ఎన్నుకోగలిగితే, రాష్ట్రానికి మహోజ్వల భవిష్యత్తు వుండగలదు.

కళా వెంకట్రావుగారుకూడా చాలాకాలంనుండి కాంగ్రెస్‌వాదులే. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షతకు పోటీచేయగల అర్హులుకూడాను. 1946 లోనే, అంటే ఆచార్య రంగాగారితో పోటీ చేయగల అర్హుడైనవ్యక్తిగా సంజీవరెడ్డిగారికంటే ముందు మంత్రివర్గ సభ్యులచే నిర్ణయింపబడినవారు శ్రీ కళా వెంకట్రావుగారు. కాని వీరు కాంగ్రెస్ వాదులందరిని ఏకముఖంగా నడిపించగలరనిగాని, కాంగ్రెస్‌ను సోషలిస్టు లక్ష్యం

● తరువాత 12 పేజీలో

మంత్రిరామారావు అస్తమయం



దేశభక్తుడు, రైతాంగ సేవకుడు, కాంగ్రెస్‌వాది, వ్యవసాయమంత్రి శ్రీ నిరుకొండ రామారావుగారు 4 తేది హృద్రోగంతో హఠాత్తుగా మరణించారని తెల్పుటకు చింతిస్తున్నాము.

మార్చి 28 తేది మంత్రిగా ప్రమాణం స్వీకరించారు. మే 4 తేది మద్రాసులో అస్తమించారు. మంత్రిగా ప్రమాణం స్వీకరించారేగాని, శాసనసభ్యులుగా గూడా ప్రమాణం స్వీకరించలేకపోయారు.

మంత్రిగా వారు పాల్గొన్న అధికార కార్యక్రమం ఢిల్లీలో జరిగిన వ్యవసాయ మంత్రుల, వ్యవసాయదార్ల సమావేశంలో పాల్గొనడమే. నానాటికి క్షీణిస్తున్న ధరల విషయంలో కేంద్రమంత్రులతో సంప్రతించి, కర్నూలువచ్చి ఒక ప్రకటనజేసి, తనశాఖ అధికారులను కలసుకొనుటకు ఏప్రెల్ 12 తేది మద్రాసు చేరారు. అప్పుడే ఆరోగ్యంచెడి కార్యక్రమాన్ని రద్దుజేసుకొన్నారు. జనరల్ హాస్పిటల్లో చేరిన అనంతరం ఆరోగ్యం చక్కబడుతున్నదని, త్వరలో వచ్చేస్తారనే వార్తలు వచ్చాయి. కాని 4 తేది వుదయం 7-45 కు హఠాత్తుగా అశువులు బాశారు.

వారి భౌతిక దేహం వారి స్వగ్రామమైన తూర్పు గోదావరిజిల్లా వంగలపూడికి తీసుకపోబడి, ప్రభుత్వ గౌరవాలతో 5 తేది దహన సంస్కారం జరపబడింది.

తన 16-వ ఏటనే జైలుజీవితాన్నిగడిపిన దేశభక్తుడు శ్రీ రామారావు. రంగాగారి రైతు వుద్యమంలో కృషిజేస్తూ, 1951 లో కృషికార్ లోక్‌పార్టీ అభ్యర్థిగా జిల్లాబోర్డు మాజీ అధ్యక్షుడు మారిన సర్వన్నగారిని, 1955 లో ఐక్యకాంగ్రెస్ అభ్యర్థిగా కమ్యూనిస్టునాయకుడు ప్రభాకరచౌదరిని ఓడించి బూరుగుపూడి నియోజకవర్గంనుండి శాసనసభకు ఎన్నికయ్యారు.

41 సంవత్సరాలకే వారి ఆయుస్సు నిండుతుందని ఎవ్వరూ వూహించలేదు. ఆంధ్ర రైతాంగం ఒక ఆప్తమిత్రుని కోల్పోయింది.

చిలుక గోరువంకల్లాగ ఉండండి

పెండ్లికుమార్తెకు
బెనారస్ జార్జెటు
సిఫాన్ జార్జెటు
మైసూరు క్రేపు
ఆరణి కంచి పట్టుచీరెలు

చమికి జార్జెటు
ఇంగ్లీష్ లాన్
వగైరా

పెండ్లికుమారునికి
ట్వీడ్
షార్కస్కిన్
పనామా వగైరా
కోటింగులు, సూటింగులు

※※ అన్నీ మీకు అందుబాట్లోనే వున్నవి ※※

రాయపరపు శంకరయ్య & సన్సు

ట్రంకురోడ్డు — నెల్లూరు

భూ సంస్కరణలు: ఒక అభిప్రాయము

అన్ని వృత్తులవారిఆదాయం, జీవన ప్రమాణం ఒకేస్థాయికితేవాలె

వ్యవసాయ సంస్కరణల సంఘానికి నాగినేని వెంకయ్యగారి సాక్ష్యం

ఆంధ్ర ఏర్పాటు వెంటనే నిజమైన భూసంస్కరణల కమిటీ ఎదుట నుంటూరులో ఈ నెలలో విచారణలలో ఆ ధర్మకర్త మరియు రైతు సంఘోద్యమ కీ॥ శ్రీ నాగినేని వెంకయ్య ఎం. ఎల్. ఎ. గారు తమ అభిప్రాయములను క్రింది పూర్వకముగా యిచ్చిరి.

అన్ని వృత్తుల వారి ఆదాయము, జీవన ప్రమాణము ఒకే ప్రమాణమునకు తీసుకురావటము ముఖ్యోద్దేశము. ఆదుర్లవల సంఘములోని వర్గీకరణ ప్రమాణముగా అనుభవించు ఆదాయము యుండును.

ఇద్దరు ఆశ్రితులుండుటవరకు నెలకు రు 75/ ల ఆదాయము నిసాకవరముల తీర్చుకొనుటకు అత్యవసరము. కుటుంబము పెరిగిన ఆదాయము కూడా పెరుగవలెను.

ఇద్దరుగల కుటుంబ వరకు 2-8-0 ల కూలీ ఒక ప్రమాణముగా ఎంచవలెను. మధ్యతర కర్మికులు, వ్యవసాయదారులు, వ్యాపార ఫ్యాక్టరీయజమానులు, విద్యాధికులైన ఉద్యోగులు తమ వృత్తులకు అవసరమగు వినియోగించుకొనుటకు పెట్టుబడి కావలయును. అధిక ప్రయత్నములుకూడా అవసరము వ్యవసాయదారులైన యెడల అశ్రద్ధ కారణములు కుటుంబములు, గాలి అనుకూలము లేకపోవుట, చీడపీడలగైరా అరిష్టములు ధరించుటవలన అధిక కష్టములు, అనుకొనని అవాంతరములు ధరించుటకు తయారుగా వుండవలెను. అందువలన ఈ తరగతుల వారికి రోజుకు రు 5/ ల ఇద్దరుగల కుటుంబమునకు ఉండవలెను.

దినమునకు రు 5/ ల వచ్చిన, సంవత్సరమునకు ఆదాయం రు 1800/- ల అగును. పెట్టుబడిగాను ఖరీదులు ఎకరా 1-కి రు 90/ ల వ్యయము ఖర్చులగును. నికరాదాయము రు 22-8-0 ల వుండును. 60 ఎకరములకు గాని రు 1800/ ల నికరాదాయమురాదు. అటుతీ కూలీలకు, పెనుపులు, బావులుగైరా సీ॥ పా॥ భూమిసారు ఖర్చు రు 190/ ల వుండును. నికరాదాయము రు 45/ ల. 40 ఎకరములు వుండినగాని రు 1800/ ల ఆదాయము వుండును.

సబుసిడీవ్యయముకంటే వ్యష్టిసేద్యముకొంత కష్టము, దీక్షగను, బాధ్యతతో మెలుగుకొనవలసి ఉంటుంది కాబట్టి ఆధికోత్పత్తికి వీలవగలదు గాధకరముగను ఉండును.

ప్రమాణమునకు మించినభూములను కర్షక సంఘము తీసుకొని సోషలిస్టిక్ పాసైటీల ద్వారా సాగుచేయాలి. వ్యవసాయ కూలీల కిచ్చి సబుసిడీవ్యయము చేయించి ఫలితము ఎంతవరకు కలిగించవలయును.

శీఘ్రముగా ఈ విధముగా మార్పులు చేసిన పై ఆదర్శమును చేరుటకు అవకాశమేర్పడును.

విద్యాలయములోవుండి స్థిరమైన బాధ్యతగాని వ్యవసాయముగానీ లేని ఇతరులు ప్రమాణముల శీఘ్రముగా ఎస్టేట్సుగామార్చి వ్యవసాయ కార్మికులకు భూమిపాత్రకు కలిగించవలయును.

కౌలుదారులను 10 సంవత్సరములు భూములనుంచి తొలగించకుండా వ్యవసాయము చేసుకొనుటకు అవకాశము యివ్వవలెను. అన్నివిధముల కష్ట నష్టములకు గురియగుచున్న కౌలుదారు, పై ప్రమాణము మించిన ఆదాయము కలిగినవారుగా మార్చుటకు మరి పెత్తనము సగము వరకు తగ్గించవలెను. కొత్త కౌలుచట్టము రుట్టు ప్రక్కల భూమి లభ్యత ఇతరములన్ని మార్చుటకు సమయమునకు తగ్గించి కొత్తకు కాలియుడవలయును.

వ్యవసాయ కూలీలకు ఇతర వృత్తులవారికి వలె 1-కి రు 75/ లకు, రెండవ పెట్టుబడి చేయునట్లు ప్రభుత్వం రక్షక వున్నకూలీరేటు 30-0-0 లకు తగ్గకుండ నిర్ణయము చేయవలయును.

కర్షకుగా వున్న ఉద్యోగుల జీతములు వలె రు 30/ లకు తగ్గకుండా పెంచవలయును.

ముదపెట్టుబడిని కొలత పాత్రలనుబట్టి కూలి ధాన్యము రాబట్టుటలును, రక్షక కొలత పాత్రలను నిషేధించవలెను.

మార్పులనువని ఓటరులుంటే, రెండు, మూడు పారలు కిరోసిన్‌తగిల్చిన వారిజాబితాగా పర్యవేక్షణ అగుదురు.

ఓ వ్యవసాయవృత్తిని మాత్రమే ఉంచుకొని ఉపకార్మికులద్వారా కొలతి రాబడిగలిగిమార్చి కొత్తపారం, ఇద్దరు, పెట్టుబడి, ఉద్యోగము వగైరా ఇతర వృత్తుల వివరములలో ఆదాయ వనరులను ప్రమాణము చేయుకోయిన ఆ వృత్తులలో రైతులుపోటీ పాటీ అధికమగును. అత్యధిక సంఖ్యాకులైన రైతులకు కూలీలు అనుకూలపడి చెంచి తిరుగుబాటు కొలుపు సంఘం వల్లకల్లోలమగుస్థితికి తీసుకరాకపోదురు. వెల 1-కి రు 300/ ల జీతములకు మించిన జీతములను, ప్రయాణ భత్యాలుగాగ, ఉద్యోగులకు తగ్గించవలయును.

అన్ని రకములైన వృత్తుల కాలములకూడా వెల 1-కి 300/లకు మించిన కొలత స్వాధీనము చేసుకొని రక్షక కూలీలకొలతకు నష్టపోటు అగునట్లును చూడవలెను.

వ్యవసాయ భూమినికూడా ప్రభుత్వకళలో వెల 1-కి రు 300/ లకు మించిన కాలములకొలతి పరిధుల్లోను స్వాధీనము చేసుకోవలయును.

మండు కాలములో అందరి ఆదాయములో వెల 1-కి 150/ ల వెలుగుటకు జీవనములోని వ్యవసాయ పారిశ్రామిక ఇటీర పరిశ్రమలను యితర పరిశ్రమలు వసీలకాస్త్ర విజ్ఞానముతో కుశోధనలతో ఆదాయము పెంచి అందరు వ్యష్టిరూపక సమానస్థాయిలో జీవించుటకు వీలుకల్పించి చేయవలయును.



తమ్మారెడ్డి భరద్వాజ

కర్ణాటక వాద్యసంగీతంలో 1955 కు శ్రీ॥రాజరత్నంపిళ్లైగారికి, వైస్‌ప్రెసిడెంటు డాక్టర్ రాధాకృష్ణన్‌గారు సంగీత నాటకసమితి బహూకృతిని ప్రసాదిస్తున్నారు.

పుస్తకం ...

Books for the Young

అమ్మ చేసుకొచ్చుకూడా తిని తిరిగిరంతం కృష్ణ రావుగారు ఇంగ్లీషులో వ్రాశారు. చిన్నపిల్లలు సర్వసాధారణంగా చెప్పుకొనేకథలను ఇంగ్లీషులో వ్రాసినందున పిల్లలు వుత్సాహంతో చదువుతారు, అంగ్లభాష నేర్చుకొనుటకుఎంతో వుపకరిస్తుంది. ఇదికూడా కొంతవరకు విద్యానిలయంవారి వర్ణచిత్రణే మూడురంగులుమాత్రమే వర్ణచిత్రమైనది. వెలలు: పదునారు ణ అణాలు, 5 అణాలు, 6 అణాలు.

విప్లవాధ్యక్షుడు

విప్లవవీరుడైన నేతాజీ సుభాస్‌చంద్రబోస్ జీవిత గాథ. రచయిత: ఎన్. విజయరాజకుమార్. క్రిక్ సైజులో 205 పేజీల పుస్తకం. వర్ణచిత్రములు: ఆఫ్సెట్ కిసాకాలోం, కాకినాడ. గుంటూరు. వెల: రూ 3-0-0 ల.

ఆచార్య రంగాగారు వ్రాసిన 36 పేజీల జీవిత వ్యాసము, అచ్చన్నగారి అభిప్రాయములో యీపుస్తకం చక్కగావున్నది.

The Indian Communists
(భారత కమ్యూనిస్టులు)

ముఖ్యముంటిగా వుండగా వి రాజగోపాలాచారిగారు కాసనసభలో, వెలువల కమ్యూనిస్టులనూర్చి వెలువుచ్చిన అభిప్రాయాలను సేకరించి కల్చరల్ బుక్స్ లిమిటెడ్‌వారు ఇంగ్లీషులో పుస్తకరూపంలో ప్రచురించారు. కమ్యూనిస్టుల సైద్ధాన్ని సూర్చి చక్కగా అర్థంచేసుకొనవలసినవారిలో రాజాజీ ఒకరు. రాజకీయాలలో అభిరుచివున్నవారికి ఉపయోగకరమైనపుస్తకం. వెల: 0-6-0. పుస్తకాలు కావలసినవారు: కల్చరల్ బుక్స్ లిమిటెడ్, 31 మిరకోపా కాంప్లెక్స్ట్రీట్, మూంబాకోడ్, మద్రాసు-2.

బాల సుమతి శతకమాల

టీకాతాత్పర్యాంగ్ల వివరికరణ సహితము. ప్రచురణకర్త కె. నారాయణరావు బి ఏ, బి. యల్., ఎఫ్. ఆర్. ఈ. యస్. (లండను). సుమతి శతకములోని "అక్కిల సోదరులను నీతులతో" గూడిన పద్యములను కొన్నిటి తొలగించి, వున్నశతకరకములు విద్యార్థులకునూడ ప్రచురించునట్లు, వెలువు జీవకారుణ్యమునకు గాక శతకములోని వెలువుమాటలకు ఆంగ్లపదములు వెలుగొప్పి యీ 'బాల సుమతిశతకము' ప్రచురించబడినది. వెల నాల్గణాలు ప్రకాశకులు: జయలక్ష్మీ అండ్ కో, మద్రాసు.

తొలిపంటి

కథానుచ్చయము, రచయిత ఆకుల సుబ్బిహ్మణ్యం. పల్లెసభ్యులు: యస్. పి. యం. పల్లెసేవసభ్యులు తెలంగాణాకోర్డు – మద్రాసు. గ్రామసైజు, 60 పేజీలు. వెల: రూ. 1-0-0 ల.

తొలికిరణాలు

కర్ణాటక కవుల రచనలతోనూడిన పుస్తకం. కథలు, పాటలు, వ్యంగ్య రచనలు, వ్యాసాలు, నేయాలతో మొదలైంది. వ్యాపార దృష్టితో గాక, రచయితలకు, పాఠకులకు పోషకాహారాన్నిచ్చుటకు ప్రచురించబడిన ట్లుచే

● మరక రే పేజీలో



సోమశిలప్రాజెక్టు ఇప్పుడా? లేక ఎప్పుడూలేదా?

జులైలోగా చేర్పించుకోలేకపోతే శాశ్వతంగా వదలుకోవలసిందే!

సోమశిల ప్రాజెక్టు-దాని ప్రాధాన్యత-ప్రాధాన్యంగా నెల్లూరుజిల్లా ప్రజలకు దానివల్ల వరం ఎంతవుందో చర్చించవలసింది చెప్ప నక్కరలేదు. గత 50 సంవత్సరాలుగా దాని కోరకు సాగినఆందోళన, నెల్లూరువాసులు పెట్టుకొన్న ఆశలు అంతా ఎరిగినదే. కానిలేదు సోమశిల ప్రాజెక్టుకోర్కె ఫలించదేమో-లేక

శ్రీ జి. సి. కొండయ్య

అడగక ఆక్రమక్రింద మిగిలిపోతదేమో. తేలవలసిన రోజులు సమీపించాయి. అందువలన ఇంకొక మాటు-దాదాపు ఆఖరి కట్టుగా దానికోరకై జిల్లావాసులు ప్రయత్నించవలసి వుంది. అందువలన దాని అనివార్యత పునరాగమన్న గురు ప్రాధానమయిన సాంగాలు ఒకమాటు తిరిగి జ్ఞప్తికి తీసుకురావటం అవసరమని భావిస్తున్నాను.

నందికొండప్రాజెక్టు కాంగ్రెస్ అయిపో యినది కావున-దానికి సోమశిల అడ్డంకిఅవుతుం దనే వాదము ఇక ప్రయత్నించనక్కర లేదు. అయితే సోమశిలవలన కలిగే ప్రయోజ నాలు నందికొండవలన తీరగలవా అన్న విష యమే ఇప్పుడు చూడవలసింది. నందికొండ మొదటి దశలో ప్రతిపాదించిన 140 మైళ్లు (గుంటూరు కాలువ) గుంటూరుజిల్లా సరిహద్దు వరకూ వస్తుంది. అందువలన మొదటిదశలో యీ ప్రాజెక్టు నెల్లూరుజిల్లాకు తోడ్పడదు. ఇక రెండవదశ అంటే ఆ కాలువను పెన్నా నదిలో కలపడం జరుగుతుంది. అప్పటికి నంది కొండ డ్యామునుంచి పెన్నవరకు యీ కాలువ పొడవు 372 మైళ్ళు. అంటే మన పెన్నానది పొడవులో వందమైళ్ళు తక్కువ వుంటుంది (పెన్నానదిపొడవు 370 మైళ్ళు) అనిచెప్పి ప్రభుత్వం యీ మధ్యన ప్రకటించిన లెక్కప్రకారం (ఖన్నార్ సేల కమిటీరిపోర్టు) యీ పథకాల్యక్రింద 18 లక్షల ఎకరములు సాగవుతుంది. అందులోనూ సగం నీటిపైరు-సగంనీటి ఆధారమెట్టపైరూనని తేల్చారు. అంతవరకైనది నీరవుందవని అభిప్రాయం వెలి బుచ్చారు.

దీని ప్రకారం ఒక్క గుంటూరుజిల్లాలోనే సాగుకు లాయకైన మెట్టలు 20 లక్షల ఎకర ములున్నవని ఫోస్లాకమిటీఅంచనా. అందువలన పై నీటితో ఒక్క గుంటూరుజిల్లా పూర్తవు తుందని తేలుతుంది. అల్లాకాకుండా యీనీటిని గుంటూరు నెల్లూరుజిల్లాలకు ఎల్లా పంచుతారో చూడవలసివుంది. నెల్లూరుజిల్లా లోగొట్టు ప్రాంతాలయిన, మరో ప్రాజెక్టునీరు నష్టయి పోయేటన దర్శి, కావలి, కనిగిరి, కందుకూరులో కొంతభాగానికి పైని లవ కాలువయిచ్చి సంపూర్ణంగా నీరిచ్చినట్లైతే దీని ప్రయోజనం మనకువుంటుంది. పై ప్రాంతాలలో 6 లక్షల ఎకరములు సాగుకు లాయకైన భూమివుంది. పోతే ఇక కావలి, కనుపూరు కాలువలకు నీరు నష్టయి మిసయం.

కావలి కనుపూరు కాలువలు సంగం దగ్గర నుండి బయలుదేరుతాయి. వీటికి నష్టమాయేదాను. నందికొండ యీటికాలువ రెండవదశలో పెన్నలో కలిపినప్పుడు దాని ద్వారా యీ కాలువలకు నీరు వదులుతూ (రెండు లక్షల ఎకరములకు పరిపాలించుటకు) లేక సంగంవద్ద కాలువ వెడల్పుచేసి దానిద్వారా పెన్నానుండి యీ కాలువలకు సప్లయిచేయ్యవలెనా అనే విషయంలో కొంత రాద్ధాంతం జరుగుతున్నది. ఏ వైపునుండి యీ కాలువలకునీరు ఇచ్చినా-అనుకొన్నట్లుమాత్రం నీరు నష్టయిపోదు. ఎందుకంటే రెండూ కొనసాగుతవు అవుతాయి. అందువలన సోమశిల డ్యామునుంచే దాని నుండి యీ రెండు కాలువలకు కావలసినంత నీరు ఇవ్వవచ్చు - అంతేకాకుండా మురు కాలంలో సిద్ధేశ్వరండ్యాము ఏర్పడితే, సోమ శిలకు మరింతబలం ఏర్పడుతుంది. మన అవసర మాలకుపోను మిగతానీరు మద్రాసునగ్ర - నగరానికి మంచినీటికి ఇవ్వవచ్చు. సోమశిల లేకుండా మద్రాసుకు నీరు ఇవ్వటం అంటే - ఇచ్చుటపాగు తగ్గించడమే అవుతుంది.

అందువలన ఎటునుంచిచూచినా నందికొండ ప్రాజెక్టువలన జిల్లాలో మాత్రం ఒకపంట కూడా సక్రమంగా కలిసిరాదు. కాబట్టి మన జిల్లావాసులు సోమసిల కావాలని కోరకూ డున్నారు. నందికొండతోపాటు సోమశిల ప్రాజెక్టు కడితే మనజిల్లాలో కృష్ణా-పెన్నా నదులక్రింద ఎంత పంట క్రిందికిరాగలదో-ఎంత మాగాణిగా మారగలదో-అంతా విధిగా సాగు లోకి వచ్చేస్తుంది. నందికొండవలన జిల్లాలో వుత్తరభాగాలు నీరందుకొంటాయి.

సోమశిలవలన పెన్నానదికి దక్షిణ ప్రాంతమూలైన రాపూరు, గూడూరు, వెంకటగిరి, సూళ్ళూరుపేటలేగాకుండా ఆత్మకూరు, కావలి, కొంతవరకు కందుకూరు, కొద్దిగా ఉదయగిరి, నెల్లూరు-కోవూరు తాలూకాల డెల్టాలు, కావలి కనుపూరుకాలువలకు సప్లయి జరుగుతుంది. ఆ విధంగా జిల్లాఅంతా మిగున్నంతవరకూ డెల్టా అయిపోతుంది. సంవత్సరానికి మూడుపార్లు నిండినా ఒక్క పైరుకుకూడా నీటి సప్లయిని ఇచ్చే స్థితిలో లేని పెట్టప్రాంతపురములు, కొండలు నెల వచ్చేటప్పటికి ఎండి గట్లు లయిటపడి పోతున్న బావులు, పెన్నానుండి కాలువలకింద లేదు అన్నట్టు విస్తరింపుతున్న డెల్టా అన్నిటికి సరిపోతుంది. అంటే దాదాపు 7 లక్షల ఎకరములు అల్లా విలసిల్లతాయి.

అయితే ఇంత విస్తీర్ణమంతకు పెన్నలో నీరు వుందా అనే ప్రశ్నకు సమాధానం ఇవ్వవలసి వుంది. పెన్నానది లేనదికాదు. అందువల్ల

● 8 వ పేజీలో

సం గీ త నా ట క స మి తి బ హూ కృ తి



కర్ణాటక సంగీత విద్వాంసుడు మహారాజపురం విశ్వనాధయ్యర్‌గారిని, వైసప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్, సంగీత నాటక సమితి పక్షాన గౌరవిస్తున్నారు.

పెళ్లిళ్ల పురాణం

చిత్రగుప్తుడు

పాణియందించె నీ ధర్మపత్నిగాగ
విలుకొనవయ్య బాల గోపాలరెడ్డి!
... ...

యల్లాయపాళెం-అల్లూరు పెండ్లి

కోవూరు తాలూకా యల్లాయపాళెం, నెల్లూరు పట్టాభిరామారెడ్డిగారి మేనల్లుడు శ్రీ చేవూరు సుబ్బరామిరెడ్డిగారి పుత్రిక సౌ॥ ఇందిరాదేవిగారికిని, అల్లూరుపేట శ్రీ అల్లం పాటి రమణారెడ్డిగారి సోదరుని పుత్రుడు ఆయుష్మాన్ గోపాలరెడ్డిగారికిని, 1-5-55 తేదీ ఉ 10-30 గం॥ల ప్రాంతమున నెల్లూరు పురమందు రమణీయ వివాహ మహోత్సవము వైభవో పేతంగా జరిగింది.

అల్లంపాటి ఆస్థాన కొలకవి ఉండేలరెడ్డి రచించిన పద్యాలు మితముఖ్యాహ పత్రికల పోలదు శ్రీ మన్నారాయణ గారు కమ్మాని కంఠంతో, లఘువ్యాఖ్యానంతో, క్రియాత్మంగా చదివి రెడ్డికవిత్వాన్ని తన కంఠంతో మెరుగు పెట్టారు.

వధువు ఇందిరాదేవి పార్థకంగా లక్షరూపా యల ధనకనక వస్తు వాహనాలతో అల్లంపాటి గృహంలో కాలుపెట్టినదన్న మాట—

ఉండేలరెడ్డి ఆశీస్సులు

"కన్నబిడ్డనుబోలె గారాబమున నిన్ను
పెంచిన మేనత్త ప్రేమ పండ,
తలలోని నాల్కయై మెలగెడు పినతండ్రి
చిర బాధ్యతలు శుభస్థితి వహింప,
వధువు పుట్టిననాడె వరు నిర్ణయించిన
"పట్టయ్య" పట్టు సాఫల్యమొంద,
చతుర సంభాషణ చణుడు నీ జనకుండు
స్వర్గంబునుండి దీవెనలు గురియ,
తనదు సర్వస్వమును నీవె నమ్మిచేసి
ప్రణయమునుగోరి శ్రీ ఇందిరా కుమారి

● 8 వ పేజీలో



ఓ టో

దిల్ బహార్

[రిజిష్టర్డు]

హృదయాల నాకర్షించు టలో రాణివంటిది

* * *

మరులు గొలుపుతూ — యెక్కువ కాలం ఉండి దొలదూరానికి తావులు విరజిమ్ముతూ అనేక హృదయాలను ఆకర్షించింది. ఇందులో స్పిరిటు కలువదు.

• • •

శాంపిలు పంపబడును.

ANGLO INDIAN DRUG & CHEMICAL Co.,
285, Jumma Masjid - P. O. Box 2082, BOMBAY-2.
Distributors for Andhra State:- Messrs VijaAonyaelega,
Nandipativari Street - Vijayawada-1.

పెండ్లికట్నాలు రు 184 లు

చేపూరు-అల్లంపాటివారు 83

శ్రీ చేపూరు యిందిరాదేవి గారిపక్షమున	రు. 58
శ్రీ అల్లంపాటి గోపాలు రెడ్డిగారి పక్షమున	రు. 25
	రు. 83

దొడ్ల - కూకటివారు 60

శ్రీ కూకటి చంద్రశేఖర రెడ్డిగారి పక్షమున	రు. 30
శ్రీ దొడ్ల పార్వతీదేవిగారి పక్షమున	రు. 30
	రు. 60

వాకిచర్ల వీరయ్య 25

శ్రీ వాకిచర్ల వీరరత్నమ్మ గారి పక్షమున	రు. 25

అనంతయ్యగారు 16

శ్రీ కామరాజు నుగుణాం జనమ్మగారి పక్షమున	రు. 16

(అనంతయ్యగారి అయాచితకట్నం)

పైవిధముగా వివాహ శుభసమయము లందు జమీన్‌రైతుకు విరాళములిచ్చి సాయపడిన దాతలకు మా హృదయ పూర్వక నమస్కారములు.

నూత్న వధూవరులకు భగవంతుడు మంగళాశీర్వాదములొసగి రక్షించుగాక.

—నెల్లూరు వెంకట్రామానాయుడు
పత్రికాధిపతి

జమీన్‌రైతు

6—5—1955 :: శుక్రవారం
శ్రీ మన్మథ, చైత్ర, శుద్ధ పౌర్ణమి

రైతాంగ మిత్రుడు శ్రీ రామారావు

ఆంధ్ర రైతాంగం తమ అప్తుడైన ఒక మిత్రుని కోల్పోయింది.

పాఠక కళాబ్దంనుండి, ఆచార్య రంగా గారి అనుయాయిగా, రైతాంగసేవలో నిమగ్నమై వున్న వ్యక్తి శ్రీ రామారావు. ప్రభుత్వం ద్వారా ఆంధ్ర రైతాంగానికి సేవచేసే భాగ్యం లభించిందని అందరూ సంతోషించారు. కాని యింత హఠాత్తుగా మృత్యుదేవత తన కాటిర హస్తాలతో యీ రైతుసేవకుని కాటేయగలదని కలలోకూడా భావించలేదు.

ధాన్యంధరలు పడిపోవటంవల్ల తన ఆందోళనను వ్యక్తంచేస్తూ, ధరల స్థిరీకరణకు కృషిచేస్తున్నట్లు రామారావుగారు చేసిన ప్రకటన దినంతో అభాలనకంగా వుండేవని. రైతుగా, రైతుసేవకుడుగా, నాయకుడుగా రామారావుగారివల్ల ఆంధ్ర రైతాంగానికి మంచి భవిష్యత్తు వున్నదని ఆశపడ్డారు. కాని రామారావే విధి భవిష్యత్తులేకుండా చేస్తుందని భావించలేదు.

అంకితభావ కర్త శ్రీ రామారావు. 16వ ఏట, నాల్గవఫారం చదువుతూ, 1920లో గాంధీ ఉద్యమంలో పాల్గొని 18 మాసాలు జైలుశిక్ష అనుభవించారు. తిరిగా 1932లో కూడా సంవత్సరాలు జైలుజీవితం గడిపారు.

1942 ఉద్యమంలో కూడా ముందు నిలిచారు. అఖిల భారత కాంగ్రెసు సభ్యులుగా, జిల్లా కాంగ్రెసు కార్యదర్శిగా పనిచేశారు. 1951లో రంగాగారితోపాటు కాంగ్రెసునుండి బయటకువచ్చి కృషికార్ లోక్‌పార్టీలో చేరారు. రెండుసార్లు శాసనసభ్యులైనారు. కాంగ్రెసులో లోక్‌పార్టీ విలీనానికి కృషిచేసినవారిలో శ్రీ రామారావుగారు ప్రముఖులు.

రాజకీయాలలో నీతికి, నిజాయితీకి ప్రాధాన్యమిచ్చిన ఆదర్శశీలి శ్రీ రామారావు. తాను కృషికార్ లోక్‌పార్టీని విడిచివుంటే ప్రకాశంగారి మంత్రివర్గంలోనే మంత్రి అయివుండే వారు. కాని పదవికంటే, పార్టీయే ప్రధానమని, మంత్రిపదవిని కాలదన్ని నీతిగానిలచిన వ్యక్తి శ్రీ రామారావు. అందువల్లనే యీ సంవత్సరం లచ్చన్నగారితోపాటు, మంత్రిగా యెలాంటి ఆలోచనాభేదం లేకుండా నిర్ణయించబడడం జరిగింది.

ప్రజాసేవకులలో ప్రథమశ్రేణికి చెందినవారు శ్రీ రామారావు. గోదావరి జిల్లాకు సందర్భములో రాత్రింబవళ్లు నిద్రాహారాలు మాని వరదబాధితులకు సేవచేశారు. ప్రమాదాన్నికూడా లెక్కచేయకుండా రాత్రిపూటకూడ భయంకరమైన ఆ ప్రవాహంలో ప్రయాణం చేసి, పడవలోనుండి ప్రజలను రక్షించారు. ఈ వరదబాధితులసేవలో పూటిపోయిన గొంతుతో ఆ దృశ్యాలను రామారావుగారు వివరించడం యిప్పుడు చిన్నట్లుగా వుంది.

మితభాషి, కార్యసాధకుడు, గంభీర స్వభావుడు, స్నేహపాత్రుడు శ్రీ రామారావు.

సంజీవరెడ్డిగారు చెప్పినట్లు 4 తేదీ ఒక దుర్దినం. ఆంధ్రరాష్ట్రం ఒక ఉత్తమ నాయకుని, రైతాంగ మిత్రుని కోల్పోయింది. చిరకాలమిత్రుడే అకాలమృత్యువువాతబడ్డ యీ రైతాంగ యోధునికి మా జోహార్లు. వారి ఆత్మకు సర్వేశ్వరుడు శాంతిని ప్రసాదించుగాక. వారి ఆప్తబంధుమిత్రవర్గానికి, ఉత్తమ అనుచరుణ్ణి కోల్పోయిన ఆచార్య రంగాగారికి మా సానుభూతి.

రాపూరులో పిడుగుపడి నలుగురు దుర్మరణం

ఈనెల 1 తేదీ సాయంత్రం రాపూరులో పెద్దపుడిగాలితోపాటు పెనుగాలులతో పడికండ్ల వాన కురిసిన సందర్భంలో పిడుగుపడి నలుగురు దుర్మరణం చెందారు. మరొక పదిమంది గాయపడ్డారు. విపరీతమైన ఆస్తినష్టం సంభవించింది.

చనిపోయినవారు: నలగర్ల వెంకటయ్య (వయస్సు 25 సం.), అతనిభార్య పెంచలమ్మ (18), పచ్చిగర్ల ఎరుకలమ్మ (60), శేషం వెంకటయ్య (20).

పడికండ్లవాన కురిసిన సందర్భంలో పొలంలో రైతులు కూలీలు పనిచేస్తూవుండి తమ స్వగ్రామాలకువచ్చే అవకాశం లేకపోగా యీ విషాద సంఘటన సంభవించింది. ఈవార్త విని గ్రామస్తులు పొలాలకు వెళ్లగా పై నలుగురు దుర్మరణంచెందియున్నారు. మరొక పదిమంది తీవ్ర గాయాలకు గురయి స్పృహతప్పి పడియుండిరి. వారు వెంటనే గ్రామంలోనికి తీసుకొనిరాబడి చికిత్సగావించబడిరి. వారు క్రమేణా కోలుకుంటున్నారని తెలుస్తున్నది.

ఈ పడికండ్లవర్షంవల్ల నిలువ పంటలకు విశేషనష్టం వాటిల్లినది. పొగాకు, మిర్చి పంటలు కూడా పూర్తిగా ధ్వంసమై పోయినవి. ఒక రాపూరు పరిసర గ్రామాల్లోనే దాదాపు 900 పుట్లధాన్యం, మూడు వాగ్లు కందులపుట్లు పొగాకు, మిర్చి పూర్తిగా పాడయిపోయినవి.

ఈ కోతని అపైన పరిస్థితులకు అక్కడి రైతులు దురపిల్లుతున్నారు. ఈ సమయంలో నష్టానికి గురయిన రైతులకు శిస్తు రిమిషన్లు ఇవ్వాలని, వ్యవసాయ తకావి ఋణములు యిప్పించి, ఆదుకోవడం ప్రభుత్వ విద్యుక్త ధర్మం.

—ఒక విలేకరి

శ్రీ గోపాలరెడ్డిగారి కార్యక్రమం

7 తేది	ఢిల్లీనుండి విమానంలో కలకత్తా.
8 ,,	కలకత్తానుండి రైల్లో బర్హాంపురం.
9, 10 తేదులు	బర్హాంపురం.
11 తేది ఉ॥	వాల్తేరులో గవర్నరుతో సమాగమం.
13 తేది ఉ॥	రైయిల్లో నెల్లూరు.
14, 15 తేదులు	నెల్లూరులో.
16 తేది ఉ॥	కారులో తిరుపతి
17 నుండి 23 వ॥	తిరుపతి.
24 తేది	తిరుపతినుండి కోడూరు (కడప జిల్లా)
25 తేది	కోడూరు, రాజంపేట, కడప.
,,	రాత్రి నంద్యాలమీదుగా విజయవాడ.
26 తేది	విజయవాడ.
,,	రాత్రి విజయవాడ నుండి రైల్లో కర్నూలు చేరుట.

నెల్లూరు ముచ్చట్లు

(5-వ పేజీ కొనవ)

నాలుగు హైస్కూళ్లమాట

నెల్లూరు తాలూకా చెన్నపల్లి పాళెం, సూరారుతాలూకా గోనెపల్లు, పొదిలితాలూకా పెదారికట్ల, దర్శితాలూకా పొతకమూరు— ఈ నాలుగు హైస్కూళ్లను తీసివేసి మిడిల్ స్కూళ్లుగా మార్చుటకు జిల్లాబోర్డు తీర్మానించినది.

ప్రభుత్వం ఆంధ్రదేశంలోని 102 హైస్కూళ్లకు, బోర్డులకు తాము వాగ్దానంచేసిన మొత్తాలు చెల్లించకపోతే, మూసివేస్తామని హెచ్చరికచేసింది. కావున తమ తమ వాగ్దానాలను చెల్లించి హైస్కూళ్లను నిలుపుకోవలెనని కోరుచున్నాము. లేనిచో వాగ్దానాలు చేసి యివ్వలేకపోతే నామూషీగా వుంటుంది.

అవి - ఇవి

జర్నలిస్టుల సమావేశం:- 1 తేది జరిగిన సమావేశంలో వ్యవసాయ ధరల విషయంలో ప్రభుత్వాలు జోక్యం పుచ్చుకోకూడదని, ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజి అధికారుల శిఫార్సుల పద్ధతిలో గాకుండా క్రమపద్ధతిలో వ్యవహరించాలని, కలకత్తామెయిలును నెల్లూరులో అయిదు నిమిషాలైనా ఆపవలసిందని, ఏప్రిల్ 7 తేది వెంకటాచలం సమీపాన మెయిల్ ప్రమాదాన్ని గొలుసులాగి తప్పించిన గంగాధరాను రైల్వే అధికారులు పునరిటీ సత్కరించాలని తీర్మానించారు.

సిద్ధీపురం శిబిరం ప్రారంభం అగింది:- 1 తేది నుండి ప్రారంభం కావలసిన విద్యార్థి శిక్షణ శిబిరం ఢిల్లీప్రభుత్వ జోక్యంనుండి యిప్పుడు వరికొండ ప్రారంభం ఆగిందని, యెప్పుడు ప్రారంభించేది మరలా ప్రకటిస్తామన్నారు రాఘవయ్యగారు.

సంతాపం:- రిటైర్డు సర్కిల్ ఇన్స్పెక్టరు చీమకుర్తి సుబ్బారాయుడుగుప్తగారి సోదరుడు కనిగిరి న్యాయవాది వెంకటసుబ్బయ్యగుప్త, 29 తేది రాత్రి గుండె జబ్బుతో మరణించిరని తెలుపుటకు విచారిస్తున్నాము.

"హరికథా విశారద":- ఓడరేవు కిశాఠామంజ సేయు భాగవతార్ గారు శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దేవాలయంలో ఒక పండుగ రోజుల మహాభాగవత హరికథా కాలక్షేపం చేసిరి. భక్తబృందం "హరికథా విశారద" బిరుద ప్రదానంతో భాగవతార్ గారిని సత్కరించిరి.

కావాలిరణి:- 1-5-55 తేది నెల్లూరు టౌన్ హాల్లో అల్లూరు — యల్లాసుహాసినివారి పెండ్లి సమయంలో ఏవరోకాలా ఊపోగొట్టుకున్నారు. అది యిచ్చి తీసుకుపోవచ్చును.

బజారు ధరలు

మొలగొలుకులు	పాతవి	పుట్టి 1-4	270-0-0
,,	కొత్తవి	,,	200-0-0
జి. బి. 24	,,	,,	215-0-0
కీసన్లు		,,	170-0-0
రాగులు		,,	160-0-0
జొన్నలు		,,	240-0-0
బియ్యం (పాతవి) 67	శేర్ల	కట్ట	37-0-0
,,	కొత్తవి 69	,, తూము	26-0-0

బంగారు-వెండి ధరలు

బంగారు పవను	రు 62-8-0
పవరెత్తు బంగారం	60-0-0
వెండి తులం	1-11-6

టైపిస్టు కావాలి

★ ★ ★

అనుభవంగల్ల షార్టుహేండ్ టైపిస్టు కావాలి.

—: వివరాలకు :—

ఆంధ్రబోన్ మిల్లు ఫర్టిలైజర్ కంపెనీ
స్టోన్‌హవుస్‌పేట,
నెల్లూరు

జీవిత సౌఖ్యానికి

మంచి వీర్య వృద్ధి, బలం, శక్తి, పుష్టి యుండాలి. పీటికి సరియైనమందులలోపలికి పైకి మర్దనకు తైలం వాడవలెను. తైలంకు రూ. 10 లు, మకరధ్వజం మాత్రలకు రూ. 10 లు — వి. పి. రూ. 1-4-0 లు అగును. వ్రాయ్యాస్సి వంపేది

డాక్టర్. రత్నం సన్సు,
మలకపేటబిల్డింగ్సు(Z. N.)హైద్రాబాదు-2

దేవాలయంపనికి టెండర్లు

నెల్లూరుతాలూకా వరిగొండ గ్రామములో వెంచేసి యుండు శ్రీ జనార్ధన స్వామివారి దేవస్థానములో వాహనశాల నిర్మించుటకు, ప్రభుత్వారీలు రేటేర్ల మున్న గుత్తదారులు 14-5-55 తేది సాయంకాలం 4 గం॥లోపల సీల్డు టెండర్లు పెట్టవలెను. టెండరు పెట్టువారు ముందుగా రూ. 300/- లు డిపాజిట్టుకట్టి యుండవలెను. మిగత వివరాలకు: ధర్మకర్తను అడగవలెను. యెస్టిమేటు మొత్తం రూ. 5600/- లు.

—రాపూరు సామిరెడ్డి,
ధర్మకర్త - వరిగొండ.

వెల్కాపురం వచ్చేశాం

[ఏమత్కుడు]

మనలో మాట

మనకాశాస్త్రం రానురాను మనిషి ఆదర్శాలకే మరణిపోయి, వ్యక్తిద్వేషాలతో స్వతంత్ర విమర్శ కానరాకే పూనుకొనేస్థితి దేవ్వరుతున్నది. కాబట్టి కులాలోకొద్దిగా ప్రారంభిస్తే, అనుయాయులు లాభాలు చెప్పుకొని మంచి చెడ్డలు వివక్షణకే వదిలేస్తున్నది.

ఒక పక్షంలో వుండేవాడు రెండోవాడి రెండు విషయాలలోనో భేదంవచ్చినప్పుడు వాడినట్లా వుంచి రెక్కన విషయాలలో అందరూ కలిసి మనిషేయకులని వుంటుంది. అట్లాగాక అన్ని టిలో భేదించడం ఏర్పడుతున్నది. అందువల్ల మాత్సర్యం బలిసినంగావడం, వ్యతిరేక సంస్థలు బలపడడం దేవ్వరుతున్నది

ఈ మనకాశాస్త్రాలవల్ల అందరూ కలిసి కర్మయోగిత్వం రెండురోజులే కార్యక్రమం నన్నగిల్లి రెండవరోజే యమనాతీర అనిశ్చితి దేవ్వరుతున్నది. యిది రానురాను భయానక రూపుదాల్చి

మన్మందు మునిసిపల్ ఎన్నిక, సర్వేపల్లి కానుపళ్యర్థ రెండిక రానున్నది. యీ మనకాశాస్త్రాలను పరిపూర్ణంచేసుకోకపోతే, అథవా విచక్షణాయుతంగానైనా పొలగకపోతే పీటి పరిణామం దేనికాతుందో ఆలోచించండి మన యీ శాస్త్రాలవాటి కర్మయోగిత్వం సంతోష పడుతూ కార్యక్షేత్రంలో దిగారు. (వారినోటమట్టేలేండి!) కానుప కాయకులు, పొలసీని అనుయాయులకు గట్టిగాచెప్పి ఆదర్శం చెడకుండా చూడండి.

మూయభిప్రాయం, యీ మండలంలో కానుకులందరూ దేశంగావుండాలని, భిన్నం దేవ్వడికే జిల్లా దెబ్బతింటుందనీ, కానుప మనకాశాస్త్రంవుండకూడదనీ, వున్నదాన్ని మనయించవచ్చనేనికే అందువల్లనే మేం మనయిరువక్షాలతిట్లకు, విమర్శలకు తమను గురిగా కలసి వస్తున్నది. అంతమాత్రంచేత మా యభిప్రాయం మార్చుకోవలసిన అవసరంలేదు. కాబట్టి యిరుపక్షాలు మమ్మల్ని అర్థం చేసుకొని సత్యంగా వడవమని కోరుకుంటున్నాం.

తిరుపతి సెనేట్ ఎలక్షన్

నెల్లూరుజిల్లాలో పంచాయితీబోర్డు ప్రెసిడెంట్లుగాని, మునిసిపల్ కౌన్సిలర్లుగాని 460 మంది సెనేట్ ఓటర్లుగావున్నారు. అభ్యర్థులుగా శ్రీ. పి. వి. కుర్చారెడ్డి, కనుపర్తి వారాయణ రావు, వల్లభ రెడ్డి చంద్రశేఖర రెడ్డిగారలు మాత్రం పోటీచేస్తున్నారు. ఓంకేసు వరదా రెడ్డిగారు విరమించుకున్నారు. చంద్రశేఖర రెడ్డిగారుకూడ బహుశా విరమించుకోవచ్చు. విరమించుకోవడం న్యాయంగానూడా. ఇక వారాయణరావు, పి. వి. కుర్చారెడ్డి ఇరువుర మధ్య పోటీవుంది. వీరు వ్యక్తిగతంగా పోటీచేస్తున్నారేగాని కాంగ్రెసుకేమి సంబంధంలేదు. ఎ. వి. రెడ్డి పి. వి కి చేస్తున్నాడు గాబట్టి కమ్యూనిస్టులు వారాయణరావుకు చేస్తున్నారేమో! ఈ అభ్యర్థులిద్దరు విద్యార్హతలలో రెండవ పోస్టుగ్రాడ్యుయేట్ కావడంచేత పోతగిన వారే అయితే సంగతి సుందరమ్మలాగానైతే పి. వి. కుర్చారెడ్డిగారికే ఎక్కువ అవకాశం వున్నట్లు కనబడుతున్నది. కాబట్టి వారాయణరావుగారు మాత్రం అవకాశం తక్కువ వున్నప్పుడు విరమించుకోవడంలో రక్షేమున్నది?

వారాయణరావుగారు పి. వి. రెడ్డిగారు చెప్పినట్లు పోతానని చెప్పివారంటాడు. అట్లయితే పి. వి రెడ్డి ఎందుకో తీవ్రంగా విరమ్మరించడ మానుకొని?

అదట్లావుంచండి. ఆర్మకూరు కాలాకాలం యీ ఎలక్షన్లలో శ్రీ సోపాలరెడ్డిగారి చేత వుక్కయోగపెట్టబడుతున్నది. ఇది చాలా అన్యాయం. ఆకుపరిందులో పీదుకర్రిం మంచం థమున్నాలేదు. ఓటర్లు దీనిని గమనింతురుగాక.

స్వాములవారి వకోర్రిపన్యాసము

శ్రీ కర్యానంద భారతి స్వాములవారు యిమధ్య ఆంధ్రనగరాలలో ఉపన్యసిస్తూ కంది కామకోటి పీఠాధిపతిని శ్రీగురు కోతని, నెల్లూరు వచ్చినప్పుడు దురాగమములలో భ్రాంతి బుడ్డన్ని ఖర్చుపెట్టవలసి చెప్పారట. గాంధీగారినిగూర్చి చాల వివరీతంగా దూషిస్తూ,మాంసాహారని, శ్రీగురుకోతని,వివేకం అవతార పురుషులన్ని వలికారట. వైష్ణవులు ద్విజులే కాదన్నారట. రామానుజాచార్యులు అనకూడా నిందించారట. హరిజనులనుగూర్చి హరి యవగా దొంగయని, పీరు దొంగయుండా కొనుక్కులని, ఎవేవో దుర్భాషలాడారట. చతుర్వేదుల రామచంద్రయ్యగారు గీతోప న్యాసంకన్న యితర విషయాలు వదలుండని ప్రార్థించినందుకు ఆయన మీద విరుచుకు పడ్డారట

ఇట్టి స్వాములు కేవలానికి ఉపకారంకంటే అపకారమే చేస్తున్నారేమో. ఇట్టివారిని ఆహ్వానించినపుడు మంచి చెడ్డలు ఆలోచించడం ధర్మంకదా.

దంపూరు 21 వేల దగా కేసు

దంపూరు పంచాయితీ 21 వేల దగావ్యవహారణ కేసులో ప్రెసిడెంటు చేపూరు మహాలక్ష్మయ్య రోడుమంది దంపూరు వాస్తవ్యుల మీద, రామన్నపాళెం వాస్తవ్యులమీద, వాకిళ్లవాస్తవ్యులమీద, నెల్లూరు కపాలిపాళెం ఇంగిలాలు ఆదెయ్యతో కలిసి 11 మందిపై ఇండియన్ పీనల్‌కోడ్ 120 బి 409 రూ 109 క్రిమినల్ క్రింద నెల్లూరు అదిమవరిష్టక్లాసు మేజస్ట్రేటు కోర్టు లో కేసు దాఖలు చేయబడింది.

2—5—55 తేదిన 8 మంది ముద్దాయిలు కోర్టుకు హాజరైనారు. నెల్లిపాడెంటు మహాలక్ష్మయ్య, రామన్నపాళెం, డి. వెంకటసుబ్బారెడ్డి, నెల్లూరు యింగిలాల ఆదెయ్యగారలు యింకా హాజరు కానందున 12—5—55 తేదికి కేసు వాయిదా వేయబడివున్నది.

రెడ్డిపాళెం కల్లుఫిర్యాదు

మూసేసుంటపాడు, రెడ్డిపాళెం, అల్లూరు పాడు, రామన్నపాళెం గ్రామాల్లో అందరూ కల్లుగీతకు చెట్లునిక్షేపంచకుండా బహిష్కరిస్తే, రెడ్డి పాళెం ఒక కమ్యూనిస్టుమాత్రం వ్యతిరేకంగా నడుస్తున్నాడని, పోలీసు కచ్చితంగా వుం టూ వారకుండి కాతిర్లు శైట్లుకొని వరా కుర్చుంది తప్పడు ఫిర్యాదుక్రింద కేర్చిపోయి నారని వ్రాస్తున్నాడు. జిల్లా కాంగ్రెసు కార్యదర్శి వెళ్లి నిజానిజాలేమిటో తేలిస్తే బాగుంటుంది.

పయోజన విద్యాశిక్షణ కేంద్రం

జిల్లాలో సుమారు 340 ఉయోజన విద్యాకేం ద్రాలున్నవి. కాని సుశిక్షిత అధ్యాపకులులేరు. ఆ లోటు తీర్చడానికి ప్రభుత్వం ప్రతిపాదించిన స్కూలులో 40 మందికి శిక్షణాశిబిరం 3 తేది ప్రారంభించింది. విద్యాశాఖాధికారి ప్రత్యక్షంచేస్తూ ఈ ప్రయత్నం బలపడాలంటే సేవాదృక్పథంతో ప్రచారాధ్యాయుల్లో అవసరమున్నది. సభాధ్యక్షులు వి. వి. రెడ్డిగారు ఉపాధ్యాయులలో విద్యాభిమానం తక్కువైనందున బోధనా పద్ధతి దెబ్బతింటున్నదన్నారు. ఇదెంతైనా నిజం. 3.వపారం విద్యార్థులకు హైస్కూల్ ప్రవేశ విద్యార్హత నిర్ణయించడం పొరపాటు. స్కూల్ ఫైనల్ పిల్లలే హైకూళ్లలో వుంటే 3.వపారం పిల్లలు ఉపాధ్యాయులుగా తయారైతే విద్యా స్థాయి తక్కువగాక యేమౌతుంది. రాష్ట్రవిద్యా శాఖ నుండి హైస్కూల్ ప్రెసిడెంటు విద్యార్థినులను సెలక్టుచేసి ఉపాధ్యాయులుగా శిక్షణనిస్తున్నారు. వారిలో ఒక్కరూ సరిగ్గా పాఠాలుచెప్పలేకపోయారు. యింగ్లీషులో పాఠాలనగానే, తెలుగులో గుసగుసలకదా! యిలాంటి వారిని ఉపాధ్యాయులుగా తయారుచేస్తే విద్యాబోధన యెట్లా ఉత్తమ స్థాయిలో వుంటుంది? విద్యార్హతతో పాటు సేవాదృక్పథం, శిక్షణకూడా ముఖ్యమని చూడవలసి వుంటుంది.

బషీరు కారుక్రింద కూలీ మరణం

